www.aksharadarbar.com
గురువారం 18, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 141 | పేజీలు : 04 | వెల : 05

సెల్యూట్

అప్పయ్యా

- గిరిజనుల కోసం ప్రాణాలకు తెగించి వైద్య సేవలు..
- ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్యకు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందనలు
- సేవల్లో ఆదర్శంగా నిలిచారంటూ కితాబు
- సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలు

02

పదుల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి దట్టమైన అడవుల్లో నివాసం ఉంటున్న గిరిజనులకు స్వయంగా వైద్య సేవలు అందించిన ములుగు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్యకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కొండలు ఎక్కి, వాగులు దాటి ఆదివాసీలకు వైద్యాన్ని అందించిన డీఎంహెచ్‌వో సేవలను ప్రముఖులు కీర్తిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఎక్స్ వేదికగా డాక్టర్ అల్లెం అప్పయ్యకు అభినందనలు తెలిపారు. కిలోమీటర్ల కొద్దీ అడవుల్లో నడిచి ఆదివాసీలకు వైద్యం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ములుగు డీఎంహెచ్‌వోను ఇతర జిల్లాల వైద్యాధికారులు ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాలతోపాటు గిరిజనులకు వైద్య సేవలందించాలని కోరారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పలువురు నెటిజన్లు సెల్యూట్ అప్పయ్య అంటూ డీఎంహెచ్‌వో సేవలను కొనియాడుతున్నారు.

– అక్షర దర్బార్, ములుగు

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటుతున్న డీఎంహెచ్ఓ

కూలీలు సురక్షితం

- పెద్దవాగులో చిక్కుకున్న 25 మంది కూలీలు
- రెండు హెలీక్యాప్టర్లతో ఎన్ డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు

04

మావోయిస్టుల దాడి

04

- ఇద్దరు భద్రతా సిబ్బంది మృతి
- మరో నలుగురికి గాయాలు

రైతుకు ప్రేమతో..

రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ పథకం ప్రారంభం..

తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రుణమాఫీ పథకం అమలు ప్రక్రియ లాంఛనంగా ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ డిక్లరేషన్‌లో భాగంగా.. రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2 లక్షల మేరకు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. ఆ మాటను నెరవేర్చుకుంటూ.. ఈరోజు (జులై 18న) రైతు రుణమాఫీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. సచివాలయంలో బటన్ నొక్కి రూ. 6098 కోట్ల నిధులు విడుదల చేశారు. నేరుగా రైతుల అకౌంట్‌లోకి నగదు జమ చేశారు. దీంతో 11 లక్షల 50 వేలపైచిలుకు మందికి లబ్ధి చేకూరింది. తొలి విడతలో రూ. లక్ష వరకు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఈ నెలాఖరులోపే లక్షన్నర లోపు మాఫీ చేసేందుకు సిద్ధమైంది. రుణమాఫీ నిధులు విడుదలవడంతో రాష్ట్రంలోని రైతులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు వేదికల వద్ద పటాకులు కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

- అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- బటన్ నొక్కి రూ.6,098 కోట్ల నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- నేరుగా రైతుల అకౌంట్‌లోకి నగదు జమచేసిన సర్కార్
- 11.50 లక్షల మంది రైతులకు లబ్ధి..
- తొలి విడతలో రూ. లక్ష వరకు మాఫీ..
- ఈ నెలాఖరులోపే లక్షన్నర మాఫీ..
- రైతుల హర్షాతిరేకం... పండుగ వాతావరణం
- రైతు వేదికల వద్ద పటాకులు కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు
- సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం
- బొల్లికుంట రైతుతో మాట్లాడిన ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది శిలా శాసనం : సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ నెలాఖరులో వరంగల్‌లో కృతజ్ఞత సభ.. హాజరు కానున్న రాహుల్ గాంధీ

02

కృతజ్ఞత సభ

- రైతు రుణ మాఫీ చేసినందుకు కృతజ్ఞతగా వరంగల్‌లో రైతులతో భారీ బహిరంగ సభ
- నెలాఖరులో ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఐదు లక్షల మందితో ఏర్పాటు
- ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ..
- ఎల్లుండి ఢిల్లీ వెళ్లి రాహుల్‌ను కలవనున్నట్లు స్పష్టం చేసిన సీఎం
- సభను విజయవంతం చేయాలని పిలుపు

02

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

రైతుకు ప్రేమతో..

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రుణమాఫీ పథకం అమలు ప్రక్రియ లాంఛనంగా ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ డిక్లరేషన్‌లో భాగంగా.. రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2 లక్షల మేరకు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. ఆ మాటను నెరవేర్చుకుంటూ.. ఈరోజు (జులై 18న) రైతు రుణమాఫీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. సచివాలయంలో బటన్ నొక్కి రూ. 6098 కోట్ల నిధులు విడుదల చేశారు. నేరుగా రైతుల అకౌంట్లలోకి నగదు జమ చేశారు. దీంతో 11 లక్షల 50 వేలపైచిలుకు మందికి లబ్ధి చేకూరింది. తొలి విడతలో రూ. లక్ష వరకు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఈ నెలాఖరు లోపే లక్షన్నర మాఫీ చేసేందుకు సిద్ధమైంది. రుణమాఫీ నిధులు విడుదలవడంతో రాష్ట్రంలోని రైతులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు వేధికల వద్ద పటాకులు కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

- రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ పథకం ప్రారంభం..
- బటన్ నొక్కి రూ.6,098 కోట్ల నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- నేరుగా రైతుల అకౌంట్లలోకి నగదు జమచేసిన సర్కార్
- 11.50 లక్షల మంది రైతులకు లబ్ధి..
- తొలి విడతలో రూ. లక్ష వరకు మాఫీ..
- ఈ నెలాఖరులోపే లక్షన్నర మాఫీ..
- రైతుల హర్షాతిరేకం... పండుగ వాతావరణం
- రైతు వేదికల వద్ద పటాకులు కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు
- సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం
- బొల్లికుంట రైతుతో మాట్లాడిన ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది శిలా శాసనం : సీఎం రేవంత్‌రెడ్డి

జీవితంలో మరిచిపోలేని రోజు : రేవంత్

జూలై 18 తన జీవితంలో మరిచిపోలేని రోజు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6098 కోట్ల నగదు జమ చేసినట్లు రేవంత్ తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసిందన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా రుణమాఫీ చేస్తున్నామన్నారు. కొంతమంది రుణమాఫీపై అపోహలు, అసత్యాలు చెబుతున్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది శిలా శాసనమని వ్యాఖ్యానించారు. ఆగస్టు నెల పూర్తి కాకముందే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం..

రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పారు. ఎన్ని ఇబ్బందులు, సవాళ్లు ఎదురైనా రుణమాఫీ చేస్తున్నామన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారని రేవంత్ అన్నారు. ఎల్లుండి తాను ఢిల్లీకి వెళ్తున్నానని చెప్పిన రేవంత్.. వరంగల్‌లో రైతు రుణ మాఫీపై ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న క్రమంలో మరోసారి అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఈనెలాఖరులో హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో జరిగే కృతజ్ఞత సభకు కాంగ్రెస్ పార్టీ అధినేత అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చేసిందని.. దానికి వడ్డీగా నెలకు రూ. 7 వేల కోట్లు తమ ప్రభుత్వం కడుతోందని రేవంత్ తెలిపారు. తాము రైతు రుణమాఫీ చేస్తామన్న మాట నిలబెట్టుకున్నామని.. అయితే, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామంటూ సవాల్ విసిరిన వారిని



రైతుకు రుణమాఫీ చెక్కును అందజేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు

రాజీనామా చేయమని అడగమని.. ఎందుకంటే వారు పారిపోతారని మాజీ మంత్రి హరీశ్ రావును ఉద్దేశించి రేవంత్ చురకలంటించారు.

రైతు ఎల్లయ్యతో మాట్లాడిన రేవంత్

రైతు రుణమాఫీ సందర్భంగా ఖిలావరంగల్ మండలంలోని బొల్లికుంటకు చెందిన రైతు బొల్లు ఎల్లయ్యతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం సంతోషంగా ఉందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువ శాతం రైతులే ఉంటారన్నారు. రైతురుణ మాఫీ చేయడంతో గ్రామాలల్లో సందడి వాతావరణం నెలకొందని రైతు ఎల్లయ్య సీఎం రేవంత్‌కు తెలిపారు.

కృతజ్ఞత సభ

- రుణ మాఫీకి కృతజ్ఞతగా వరంగల్ లో రైతులతో భారీ బహిరంగ సభ
- నెలాఖరులో ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఐదు లక్షల మందితో ఏర్పాటు
- ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ..
- ఎల్లుండి ఢిల్లీ వెళ్లి రాహుల్ ని కలవనున్నట్లు స్పష్టం చేసిన సీఎం
- సభను విజయవంతం చేయాలని పిలుపు

అక్షరదర్బార్, హనుమకొండ : రైతు రుణమాఫీని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద వేడుకలా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈమేరకు రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతు రుణమాఫీని హర్షిస్తూ రైతులతో కలిసి వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ డిక్లరేషన్‌లో రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 2 లక్షల రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. ఆ మాటను నెరవేర్చుకుంటూ.. నేడు రైతు రుణమాఫీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్.. వివిధ జిల్లాలకు చెందిన రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. రుణమాఫీ కావడంతో రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ..

ఈ సందర్భంగా వరంగల్ జిల్లాకు చెందిన ఓ రైతు.. రేవంత్‌ను వైఎస్సార్‌తో పోల్చారు. 2 లక్షల రుణాలను మాఫీ చేస్తోన్న మిమ్మల్ని చూస్తుంటే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తున్నారంటూ అభిమానం చాటుకున్నారు. అయితే, ఇది రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ అని రేవంత్ అనగానే.. ఆనందంతో ఆ రైతు రాహుల్ గాంధీని పీఎం చేస్తామని అన్నారు. అంతకుముందు మనం చేయాల్సిన ఓ పని ఉందని, రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని.. ఆ హామీ మేరకు రుణమాఫీ చేస్తున్నామన్నారు రేవంత్. అందుకే రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ నిర్వహించబోతు న్నామని చెప్పుకొచ్చారు. ఎక్కడైతే రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారో.. అదే వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని భారీ బహిరంగ సభకు హాజరు కావాలని ఆహ్వానిస్తామన్న రేవంత్.. ఈ నెలఖారులో వరంగల్‌లో సభను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే వరంగల్‌లో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

సెల్యూట్ అప్పయ్య

అక్షర దర్బార్, ములుగు : పదుల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి దట్టమైన అడవుల్లో నివాసం ఉంటున్న గిరిజనులకు స్వయంగా వైద్య సేవలు అందించిన ములుగు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్యకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కొండలు ఎక్కి, వాగులు దాటి ఆదివాసీలకు వైద్యాన్ని అందించిన డీఎంహెచ్‌వో సేవలను ప్రముఖులు కీర్తిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ట్విటర్ వేదికగా డాక్టర్ అల్లెం అప్పయ్యకు అభినందనలు తెలిపారు. కిలోమీటర్ల కొద్దీ అడవుల్లో నడిచి ఆదివాసీలకు వైద్యం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ములుగు డీఎంహెచ్‌వోను ఇతర జిల్లాల వైద్యాధికారులు ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాలతోపాటు గిరిజనులకు వైద్య సేవలందించాలని కోరారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పలువురు నెటిజన్లు సెల్యూట్ అప్పయ్య అంటూ డీఎంహెచ్‌వో సేవలను కొనియాడుతున్నారు.

కాలినడకన 16 కిమీ

గిరిజన ప్రాంతం నుంచి వచ్చి తాను జిల్లా వైద్యాధికారిగా పదోన్నతి పొందినా తన మూలాలు మరవకుండా అక్కడ ఉండే సమస్యలను తన వంతుగా పరిష్కరించాలి అనుకున్నాడు ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య.

- గిరిజనులకు ప్రాణాలకు తెగించి వైద్య సేవలందిస్తున్న ములుగు డీఎంహెచ్ వో డాక్టర్ అల్లెం అప్పయ్య
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అభినందనలు
- సేవల్లో ఆదర్శంగా నిలిచారంటూ కితాబు
- సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలు

ఆ కష్టాలను తెలిసిన వాడై భారీ వర్షాలు పడుతున్నా కొండ ప్రాంతాలకు వెళ్లి గిరిజనులకు వైద్య సేవలు అందించాడు. వాజేడు మండల కేంద్రానికి 16 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెనుగోలు గ్రామంలో సిబ్బందితో కలిసి వైద్యం అందించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అందరికి అవగాహన కల్పించారు. శిబిరం

వైద్యం అందించేందుకు కాలినడక వెళ్తున్న అప్పయ్య

ఏర్పాటు చేసి వైద్య పరీక్ష లు నిర్వహించగా ఇద్దరికి మలేరియా నిర్ధారణ జరగడంతో వారికి మందులు ఇచ్చారు. గ్రామంలోని ప్రతి ఇంటి వెళ్లి దోమతెరలు, మందులు ఇచ్చి వ్యాధుల గురించి వివరంగా చెప్పారు. పలువురు ఆదివాసీల సాయంతో వైద్య సిబ్బందితో కలిసి కొండలు, గుట్టలు ఎక్కి, వాగులు దాటుకుంటూ కుగ్రామానికి చేరుకోవడంతో స్థానికులు డాక్టర్ అప్పయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం

ముగ్గురు వ్యక్తుల అరెస్టు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : .ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ మేరకు గురువారం వివరాలు వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయంలో, పోలీస్ కార్యాలయాల్లో సెక్యూరిటీ గార్డ్స్, స్వీపర్ పోస్టులను ఇప్పిస్తామని నమ్మబలికి కరీంనగర్ టౌన్ కు చెందిన గుర్రం శ్రీనివాసరావు, భూపాలపల్లి సుభాష్ కాలనీకి చెందిన సన్నాయిల సుభాష్, కాసింపల్లికి చెందిన మోకిడి అశోక్ నిరుద్యోగుల నుంచి రూ.లక్ష నుండి రూ.2 లక్షల వరకు మొత్తం రూ.50 నుండి రూ.60 లక్షలు వసూలు చేశారు. ఈ క్రమంలో కొన్ని రోజులు వారితో డ్యూటీలు చేయించి, జీతాలు ఇవ్వకుండా తప్పించుకు తిరిగే సరికి వారికి అనుమానం వచ్చింది. దీంతో గుర్రం శ్రీనివాసరావును నిలదీయగా, చంపుతానని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడు గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన దొంగల చందు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావు, సుభాష్, అశోక్ ను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఉత్తమంగా విధులు నిర్వర్తించిన డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఎస్ఐలు ప్రసాద్, సుధాకర్, రమేష్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ సదానందం, కానిస్టేబుల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాబును ఎస్పీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

సైలెన్సర్లు తుక్కు తుక్కు..

- పోలీసుల ఆధ్వర్యంలో సైలెన్లర్లు ధ్వంసం
- అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్లు వాడితే కఠిన చర్యలు
- వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

అక్షర దర్బార్, వరంగల్: బైక్ లకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లు కాకుండా అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్లను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం ఎంజీఎం సెంటర్లో వివిధ వాహనాల నుంచి సేకరించిన 150 సైలెన్సర్లను రోడ్డురోలర్ తో తొక్కించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రైసిటీలో అధిక శబ్దాలను కలిగిస్తున్న వాహనాలను గుర్తించి వాటి సైలెన్సర్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు రామకృష్ణ, సక్రు, నాగబాబు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న మల్లేశం గౌడ్

కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

కండువా కప్పి ఆహ్వానించిన మల్లేశం గౌడ్..

అక్షర దర్బార్, పరకాల : మండలంలోని లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట రాజు, ఉప సర్పంచ్ ఆముదాల పల్లి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సింగిల్ విండో డైరెక్టర్ బుర్రి భిక్షపతితో పాటు రైతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపల్లి మల్లేశంగౌడ్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించినారు. కార్యక్రమంలో ఎర్రబోయిన తిరుపతి, బండారి నరేష్, పుట్ట శ్రీమూర్తి, పల్లెబోయిన సురేష్, పల్లెబోయిన కుమారస్వామి, మొగిలి, భాస్కర్, పల్లెబోయిన రమేష్, వైనాల ప్రభాకర్, వైనాల శంకరన్న, వడ్ల మహేందర్, గంగబోయిన రవీందర్, పల్లెబోయిన నర్సయ్య, రాకేష్, కిరణ్, శంకర్, శివ పాల్గొన్నారు.

ఇబ్బందులు రావొద్దు

కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు.

ఎస్వీవీ స్కూల్లో నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు..

డీఎస్ఏ ఆధ్వర్యంలో కమిషనర్ కు ఫిర్యాదు

అక్షర దర్బార్,కేసముద్రం: కేసముద్రం మండల కేంద్రంలో ఉన్న ఎస్వీవి స్కూల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీ చైతన్య పేరుతో అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్న ఎస్వీవీ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగొని శ్రావణ్ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, అధిక ధరలకు పుస్తకాలను అమ్ముతున్నారని ఆరోపించారు. విద్యను వ్యాపారం చేస్తున్న ఎస్వీవీ హైస్కూల్ పై ఆధారాలతో ఫిర్యాదు చేసినా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న మండల, జిల్లా విద్యాశాఖ అధికారులపై, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎస్వీవీ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : యువత మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని భూపాలపల్లి ఎస్సై సంధ్యారాణి అన్నారు. గురువారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి హైస్కూల్లో డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల సేవనంతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరం అయ్యాయని, వ్యసనాలకు బానిసలుగా మారొద్దని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలని అన్నారు.

డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన

అక్షర దర్బార్,మహాదేవపూర్ : కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ అనర్థాలపై కాళేశ్వరం ఎస్సై చక్రపాణి అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం అన్నపూర్ణ, ఉపాధ్యాయుడు రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- జిల్లా కలెక్టర్ తో కలిసి దివ్యాంగులకు ల్యాప్ ట్యాబ్ లు, బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ

అక్షర దర్బార్, ఏనుమాముల: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ ఏనుమముల మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏడీఐపీ పథకం కింద గురువారం వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన102 మంది దివ్యాంగులకు రూ.42 లక్షల విలువైన 102 బ్యాటరీ ట్రై సైకిళ్లు, రూ.2.70 లక్షల విలువైన 6 లాప్ టాప్ లు, ఐఐఐటిలో సీటు సాధించిన దివ్యంగురాలికి ఫుల్లీ ఆటోమేటెడ్ త్రిచక్ర వాహనాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దివ్యంగులకు అందజేశారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఎక్కడ కూడా దివ్యాంగులనే భావన ఉండవద్దన్నారు. ఎవరు కూడా వీరిపై చిన్న చూపు చూడవద్దని, సమాజంలో అందరితో పాటు వీరి అభివృద్ధిని కాంక్షించాలని, ఆ దిశగా వీరి గౌరవాన్ని పెంచేలా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదన్నారు. కొంతమంది పుట్టుకతో, జన్యు లోపం వల్ల దివ్యాంగులు అవుతారని, దీనిని చాలెంజ్ తీసుకొని దివ్యాంగులు ప్రతి రంగంలో రాణించాలని కోరుతూ, దివ్యాంగురాలు రాపర్తి సుప్రీత త్రిబుల్ ఐటీ సీటు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతిభకు వైకల్యం అడ్డురాదని అన్నారు. దివ్యాంగులు వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద రావు, తాసిల్దార్ ఇక్బాల్, ఏనుమాముల మార్కెట్ యార్డ్ సెక్రెటరీ , ఆలింకో పిఓ రవిశంకర్, సీడీపీవోఓలు విశ్వజ, డెబోరా తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అశోక్ నగర్ లో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, కాంగ్రెస్ నాయకులు

వీడియో కాన్ఫరెన్స్ తిలకిస్తున్న ఎమ్మెల్యే దొంతి

పరకాలలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

జయహో రేవంత్..

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతుల క్షీరాభిషేకాలు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణుల బైక్ ర్యాలీలు
- స్వీట్లు పంచిన అన్నదాతలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/పరకాల : రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి నిలబెట్టుకున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్రంలోని రైతులకు మొదటి విడతగా రూ.లక్షలోపు రుణాలను గురువారం మాఫీ చేసిన సందర్భంగా శాయంపేట, చిట్యాల, టేకుమట్ల, రేగొండ గణపురం మండలాల రైతు వేదికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

రైతు రుణమాఫీ చరిత్రాత్మకం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్...

అక్షర దర్బార్, కేసముద్రం: రైతు రుణమాఫీ చరిత్రాత్మకం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. గురువారం రైతు రుణమాఫీ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేజ్ కేసముద్రం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆర్నెల్లకే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, తోట వెంకన్న, దస్రు నాయక్, బండారు వెంకన్న, ముదిగిరి సాంబయ్య, బాలు, చిట్ల సంపత్, ఎంతవో వెంకన్న పాల్గొన్నారు.

పరకాలలో బైక్ ర్యాలీ..

అక్షర దర్బార్, పరకాల : రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యులు రంజాన్ అలీ, చిన్నాల గోనాథ్, బండారు రాంమూర్తి, మంద రాంచందర్, భాస్కర్ రెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, బుర్ర రాజమౌళి, శ్రీశైలం, మడికొండ శ్రీను, దుబాసి వెంకటస్వామి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, ఒంటేరు సారయ్య, పసుల రమేష్, నాయకులు చందుపట్ల రాజిరెడ్డి, డబ్బ శ్రీనివాస్, మహమ్మద్ అలీ, ఒంటేరు శ్రావణ్, పోరండ్ల వేణు, మంద నాగరాజు, బొమ్మకంటి చంద్రమౌళి, జాఫర్, దార్న వేణుగోపాల్, పసుల విజయ పాల్గొన్నారు.

నడికూడలో బైక్ ర్యాలీ..

నడికూడ మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్ రావు, మాజీ జడ్పీటీసీ సుమలత, రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నెం శ్రీలత, , పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇంచార్జి ఈర్ల చిన్ని, సమన్వయ కమిటీ సభ్యులు సదానందం, రవీందర్ యాదవ్, చాడ తిరుపతి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమార స్వామి, రైతులు పాల్గొన్నారు.

ఖానాపురంలో క్షీరాభిషేకాలు ..

అక్షర దర్బార్, ఖానాపురం : మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎల్దీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. స్వీట్లు పంచి పటాకులు కాల్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మార్కెట్ డైరెక్టర్ గట్టి సారంగపాణి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈరుకు ప్రభాకర్ రావు, నడిపెల్లి సంపత్ రావు, జాడీ అచ్యుత్, రైతులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలోనే చరిత్రాత్మకం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే ఓ చరిత్రాత్మక ఘట్టమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట మండలాల్లో రైతు కేంద్రాల వద్ద రైతులతో కలిసి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచారు

కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నేత రాజేందర్

సూపరింటెండెంట్, వైద్యులపై

చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నేత పిప్పాల రాజేందర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ లో వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేసిన డాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బాధితురాలు సాగి స్వరూప బంధువు కాంగ్రెస్ పార్టీ నేత పిప్పాల రాజేందర్ కలెక్టర్ కు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేశారు. భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన సాగి స్వరూప అనారోగ్యానికి గురై భూపాలపల్లి వంద పడకల హాస్పిటల్లో చేరగా, వైద్యులు నిర్లక్ష్యం వహించడంతో నేడు ప్రాణాపాయ స్థితిలో ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ కు ఫోన్ చేసి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. సరైన వైద్యం అందించని వైద్యులు, విజ్ఞప్తి చేసినా పట్టించుకోని సూపరింటెండెంట్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టరుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు

న్యూ విజన్ విద్యార్థులు

అక్షర దర్బార్, దుగ్గొండి : జాతీయస్థాయి క్రీడా పోటీలకు న్యూ విజన్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని గిర్నిబావి న్యూ విజన్ స్కూల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రూరల్ గేమ్స్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ చాంపియన్ షిప్ కబడ్డీ అండర్-14 స్థాయిలో పాఠశాల విద్యార్థులు అద్భుతంగా ప్రతిభను చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జగన్, రాంచరణ్, రాజేందరు ఈ నెల 27, 28 తేదీల్లో హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

అక్షర దర్బార్, పరకాల : మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులకు జాతీయ సుస్థిర సుగంధ ద్రవ్యాల సంస్థ ఆధ్వర్యంలో గురువారం మిర్చి పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉపేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. పంటల దిగుబడి పెరగాలంటే రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, సందీప్, శ్రీనివాస్, రఘు, గీత, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ రావు, సారయ్య, కృష్ణా రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలీలు సురక్షితం

- పెద్దవాగులో చిక్కుకున్న 25 మంది కూలీలు
- రెండు హెలికాప్టర్లతో ఎన్ డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు

అక్షర దర్బార్, భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం నారాయణపురం సమీపంలోని పెద్ద వాగు ప్రాజెక్టు వరద ప్రవాహంలో చిక్కుకున్న 25 మంది కూలీలు సురక్షితంగా బయటపడ్డారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలోనే గురువారం అధికారులు నారాయణపురం సమీపంలోని పెద్దవాగు ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. ఒక్కసారిగా వరద పోటెత్తడంతో 25 మంది కూలీలు నీటిలో చిక్కుకుపోయారు. స్పందించిన అధికారులు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందికి సమాచారం అందించారు. మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు హుటాహుటిన రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రెండు హెలికాప్టర్లతో వాగులో సహాయక చర్యలు చేపట్టారు. పెద్దవాగులో చిక్కుకున్న 25 మంది కూలీలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

మావోయిస్టుల దాడి

అక్షర దర్బార్, బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరోమారు పోలీసులపై పంజా విసిరారు. మావోలు జరిపిన దాడిలో ఇద్దరు సిబ్బంది మరణించారు. మరో నలుగురు గాయపడినట్లు గురువారం పోలీసులు తెలిపారు. దర్భా వెస్ట్ బస్తర్ డివిజన్లకు చెందిన నక్సల్స్ ఉన్నారన్న నిఘా సమాచారం అందడంతో ఎస్టీఎఫ్, సీఆర్ పీఎఫ్, కోబ్రా, డీఆర్‌జీ బృందాలు ప్రత్యేక ఆపరేషన్‌కు వెళ్లాయి. ఆపరేషన్ ముగించుకుని సిబ్బంది తిరిగి వస్తుండగా మావోయిస్టులు ఐఈడీతో దాడికి తెగబడ్డారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎమర్జెన్సీ నెంబరు 8978180036 కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.